## భారీ బహిరంగ సభకు బయల్దేరిన

# కాంగ్రెస్ నాయకులు

- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో భారీ జన సమీకరణ
- కొత్తగూడెం నియోజకవర్గం నుండి 70 కార్లుతో సభకు బయల్దేరిన ఎడవల్లి



**శామ్, మార్చి26(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వైరాలో మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి అద్యక్షతన జరుగుతున్న భారీ బహిరంగ సభకు ఏడవల్లి కృష్ణ సమక్షంలో 70 కార్లతో కాంగ్రెస్ నాయకులు సమావేశానికి బయల్దేరి వెళ్లారు.

ఈ సభకు ముఖ్య అతిధిగా తెలంగాణ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చారి, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, ఐఎన్‌టీయూసీ నాయకులు జెలిల్, కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బారెడ్డి, పైడిపల్లి మనోహర్, రాములు నాయక్, చంద్రగిరి సత్యనారయణ,లీగల్ సెల్ నాయకులు అరకల కర్ణకర్,కొత్తగూడెం పట్టణ మైనార్టీ నాయకులు అక్బర్, ఐఎన్‌టీయూసీ నాయకులు బొజ్జ వెంకటస్వామి, కలిపాక సత్యనా రాయణ, రేవు దామోదర్, అనిశెట్టిపల్లి రమేష్, బట్టు గణేష్, భూక్యా శ్రీనివాస్, మొద్దు శ్రీనివాస్, నారాయణ, రాజు, రమూర్తీ, కుమార్, నాగభూ షణం, పవన్, శివ, కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాలు, విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.








## అవినీతి రహిత సమాజం కోసం

# ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, మార్చి26(కెరటం ప్రతినిధి)**

అవినీతి రహిత సమాజం కోసం ప్రతీఒక్కరూ కృషి చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెభై ఐదు ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో అవినీతి పేరుకుపోయిందని దాన్ని అంతమొందిచాలని అక్రమార్కులు, అవినీతి పరులు అడ్డదారిలో సంపాదించిన సొమ్ముతో రాజకీయాల్లోకి వచ్చి వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు డబ్బు సంచులతో ఊర్లలో మకాం వేసి ఓట్లను డబ్బులతో కోనుగోలు చేసి రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బ్యూరో క్రాట్, కార్పొరేట్ వ్యవస్థ ముసుగులో ఉండి అక్కడ సంపాదించిన అక్రమ సంపాదన పెట్టుబడిగా పెట్టి రాజకీయ వ్యభిచారం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఈ ప్రయత్నాలు తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న వారిని ముఖ్యంగా యువతను వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే కొత్తగూడెం అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని పేర్కొన్నారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడుతున్న వారికి,స్థానికంగా ఉండే వారికి మాత్రమే అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, చెనిగారపు నిరంజన్ కుమార్, సందేల సందీప్,తాటిపాముల హరిక్రిష్ణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.





## థాక్రే, రోహిత్ చౌదరిలకు స్వాగతం పలికిన ఎడవల్లి

**శామ్, మార్చి26(కెరటం ప్రతినిధి)**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలో జరుగుతున్న కాంగ్రెస్ భారీ బహిరంగ సభకు విచ్చేసిన ముఖ్య అతిథులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరిలను టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానం చేసి ఘన స్వాగతం పలికారు.

